
# ఆగస్ట్ 2026



శ్రీ ప్రణవపీఠం

सत्यं वद - धर्मं चर

ఏలూరు



# ఆగస్ట్ , 2026

ఆగస్ట్ , 2026

## విషయ సూచిక

సంపుటి-5
సంచిక- 8


| | | |
|---|---|---|
| 01 | సంపాదకీయం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 02 | శ్రీ గణేశ పురాణం | శ్రీమతి పాలగుమ్మి శ్రీవిద్య |
| 03 | శ్రీ వేంకటేశ్వర రహస్యం | శ్రీమతి నిడుముక్కల శ్రీకరి |
| 04 | శ్రీ మత్స్యమహాపురాణం | మద్దూరి వేంకట సుబ్రహ్మణ్య సత్యనారాయణ |
| 05 | ఐశ్వర్యయోగం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 06 | ఋషిచరిత్ర | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 07 | స్తోత్రమాలిక | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |


జయ శ్రీ రామ



శ్రీ మహాగణాధిపతయే నమః　　శ్రీ గురుభ్యోనమః　　శ్రీ మాత్రే నమః

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ప్రవచనముల కొఱకు, శ్రీ ప్రణవపీఠం సమాచారము కొఱకు క్రింద ఇవ్వబడిన వెబ్సైటు ను సందర్శించగలరు.


https://srivaddipartipadmakar.org

© All copyrights are reserved with Sri Pranava Peetam, Eluru.

# శ్రీ గురుభ్యోనమః

# సంపాదకీయం


## గురు మార్గం




గోవిందనామస్మరణంతో,శివ పంచాక్షరీజపంతో గురుపూర్ణిమణూ జరుపుకొందాం. కలియుగంలో కృతఘ్నులు ఎక్కువగా ఉంటారు. "అర్థకామపరాః సర్వే కలావస్మిన్ భవంతి హి II " (దే.భా.స్కం.6.అ.11.శ్లో.13) ఈ కలియుగంలో అర్థం మీద కామం మీద మాత్రమే దృష్టి పెట్టే వాళ్ళు పుడతారు అని దేవీభాగవతం చెబుతోంది. కలియుగంలో, నరకంలో శిక్షలు అనుభవిస్తున్న పాపాత్ములే మానవులుగా పుడతారని, ముఖ్యంగా గురుద్రోహులు, ఎక్కువ అవుతారని దేవీభాగవతంలోనే ఉంది. పాపాత్ముల మాటలను నమ్మేవారు మహాపాపాలు చేసినవారి కంటే కూడా ఎక్కువ శిక్షలు అనుభవిస్తారు అని భాగవతం.ఇటువంటి పాపాత్ములకు సులభప్రాయశ్చిత్తమేమిటో పురాణాలు వివరించాయి. విష్ణుస్వరూపుడైన వ్యాసుడు జన్మించిన పవిత్రమైన తిథి ఆషాఢ పూర్ణిమ. ఆ రోజు మొదలుకొని తొమ్మిది రోజుల పాటు లలితా సహస్రనామ స్తోత్రములోని గురుమూర్తిః అనే నామాన్ని మంత్రరూపంలో యథాశక్తి జపించుకోవాలి. అనగా "ఓం ఐం హ్రీం శ్రీం గురుమూర్తయే నమః" అనే ఈ దివ్య మంత్రాన్ని 9 దినాలు జపించాలి. ఇది వేయి యజ్ఞముల ఫలానీ అందిస్తుంది. శ్రావణ మాసంలో శుక్లపక్షచతుర్థి దూర్వాగణపతి వ్రతంగా ప్రసిద్ధి కెక్కింది. ఈ తిథినాడు గరికపోచలతో గణపతిని పూజిస్తే అనుకున్న పనులలో విజయం లభిస్తుంది. విఘ్నాలు తొలుగుతాయి. శ్రావణ భాద్రపద మాసాలలో ఈ పరాభవ నామ సంవత్సరములో బొద్దింకలు ప్రజారోగ్యాలను పాడు చేస్తాయి. రావణాసురుడు, గంజాయి మొక్కలు ప్రపంచానికి ముప్పు తలపెడతాయి. పులి ఆవు ముఖం తగిలించుకొని అడవిలో జంతువులను వేటాడినట్లుగా (గోముఖవ్యాఘ్రం అంటారు) ఈ గంజాయి మొక్కలు, తులసీవనంలాగా నటించి, భారతదేశాన్ని, అనంతరం ప్రపంచాన్ని పాడుచేయడానికి ప్రయత్నిస్తాయి. దేశభక్తులు, సనాతనధర్మంపై ఆసక్తి కలిగినవారు ఈ దేశాన్ని రక్షించడానికి తత్ క్షణం నడుం బిగించాలి. పిల్లలకు రామాయణ భాగవతాదులు వినిపించడమే కాక, ఈ కాలంలో నేను పఠించి యూట్యూబ్ లో పెట్టిన "గణేశపంచరత్నమాలాస్తోత్రం" పఠించేలా చేయండి. ఆదిశంకర విరచితమైన ఈ స్తోత్రం ఇప్పుడు అందరకూ అవసరం. దేశభక్తిలేని దైవభక్తి, దైవభక్తిలేని దేశభక్తి వ్యర్థాలు. ఈ మాసంలో వరలక్ష్మీవ్రతం, చేసుకోవాలి. లక్ష్మీకటాక్షం లభిస్తుంది. శ్రావణపూర్ణిమనాడు వేదశ్రవణం, వేదపండితులను పూజించడం, దానధర్మాదులు, యజ్ఞోపవీతం మార్చుకోవడం [ఉపనయనం అయిన వారు] తప్పక చేయాలి. ప్రణవపీఠంలో ఇటువంటి పూజాదులు జరుగుతాయి. భక్తులు గోత్రనామాదులు ఇచ్చి పాల్గొని తరించాలని, రాబోయే భయంకర కష్టాల నుండి దేశాన్ని కాపాడుతూ, తమను తాము కాపాడుకోవాలనీ, ఆకాంక్షిస్తున్నాను. 2 అనేక శుభాలు కలుగుగాక!.....

వద్దిపర్తి. పద్మాకర్

# శ్రీ గణేశ పురాణం



నీకు ఏకదంతం ఎందుకు వచ్చింది? ఎప్పుడు చూసినా ధ్యానమగ్నుడవై కనిపిస్తూ ఉంటావు. కాస్తంత ఇహలోకంలోకి కూడా రావాలి. నీవంటే అభిమానం కలిగిన వారిని కటాక్షించాలి. ఇలా పలుకుతూ గణపతిపై అంతకంతకీ ప్రేమ పెరుగుతూ ఉండగా, అతని శిరస్సుపై కొద్దిగా గంగాజలం చల్లింది. ఆ సమయంలో గణపతి తన అవతారానికి మూలకారకుడైన కృష్ణపరమాత్మను ధ్యానం చేసుకొన్నాడు. అందువల్ల ఆయన కదలలేదు. ఈ సారి తులసి చూపుడువ్రేలితో ఆయన తలపై కొట్టింది. దానితో గణపతికి ధ్యానభంగమయ్యింది.

శ్లో॥ దుఃఖం చ ధ్యాన భేదేన, తద్విచ్ఛేదో హి శోకదః ॥ (బ్ర.వై.పు.గ.ఖం.అ.46.శ్లో.15)

ధ్యానం పాడయినపుడు దుఃఖం కలుగుతుంది. ధ్యాన భంగం శోకం కలిగిస్తుంది. అందుకే ఎట్టి పరిస్థితులలోనూ ధ్యానం చేస్తున్న వారికి భంగం కలిగించరాదు. ధ్యానం మధ్యలో హఠాత్తుగా విడిచిపెట్టడం వల్ల మంత్రసిద్ధి కలగదు. గణేశుడు పరబ్రహ్మ స్వరూపుడు కనుక ధ్యానభంగం వల్ల కలిగే దుఃఖ శోకాలను తన దివ్య శక్తితో తొలగించుకొన్నాడు. శ్రీహరిని మనస్సులో స్మరించాడు. తన ఎదురుగా నిలబడి తనవైపు కామదృష్టితో చూస్తున్న, తులసి కనబడింది. పరమసుందరి, యౌవనవతి, కామాతుర అయిన తులసిని చూచి జితేంద్రియుడైన గణపతి ఇలా అన్నాడు — పుత్రీ! నీవెవరవు? నీ తల్లిదండ్రులెవరు? నిన్ను చూస్తే కన్యలాగా కనబడుతున్నావు? కఠోర నియమంతో గంగా తీరంలో ధ్యానం చేసుకొంటున్న నన్ను ఎందుకు భగ్నుడను చేసావు?

శ్లో॥ పాపదోఽశుభదః శశ్వ ద్ధ్యానభంగః తపస్వినామ్ ॥ (బ్ర.వై.పు.గ.ఖం.అ.46.శ్లో.18)

.. ఇంకా ఉంది

# శ్రీ వేంకటేశ్వర రహస్యము

శ్లోII పృథివ్యాం యాని తీర్థాని, బ్రహ్మాండాంతర్గతానిచ

తాని సర్వాణి వర్తంతే వేంకటాహ్వాయ భూధరే II (స్కాం.పు.వేం.మా.అ.17.శ్లో.2)

ఈ భూమండలంలోనూ, బ్రహ్మాండాలలోనూ, ఎన్ని తీర్థస్థలాలున్నాయో, అవన్నీ వేంకటశైలంపై ఉన్నాయి. వేంకటాచలం సకల బ్రహ్మాండ స్వరూపం.

ఈ పర్వతం పుణ్యాలకు నిలయం. పాపాత్ములీ క్షేత్రంలో నివసిస్తే ఏదో ఒకనాడు ఆ పాపాల వల్ల ఈ లోకంలోనూ తీవ్ర యాతనలు అనుభవిస్తారు. శరీరం విడచిపెట్టిన తరవాత యమ లోకంలో కింకరుల చేతిలో చావుదెబ్బలు తింటారు. ఇది గ్రహించి వేంకటాద్రిపై పాపాలు చేయకుండా ఉండాలి. శ్రీనివాసుడు, పురుషోత్తముడు నిత్యం నివసించే కొండ ఇది.

శ్లోII తస్మిన్నగోత్తమే పుణ్యే వసంతం పురుషోత్తమమ్

శంఖ చక్రధరం దేవం పీతాంబర ధరం శుభమ్

కౌస్తుభాలంకృతోరస్కం భక్తానామభయప్రదమ్

దేవదేవం విశాలాక్షం వేదవేద్యం సనాతనమ్ II (స్కాం.పు.వేం.మా.అ.17.శ్లో.3,4)

శ్రీమహావిష్ణువు, దేవదేవుడు, శ్రీ వేంకటాచలంపై శంఖచక్రధరుడై కొలువున్నాడు. పీతాంబరం ధరించి(పసుపు పచ్చని వస్త్రం), కౌస్తుభమణిని వక్షః స్థలంపై అలంకరించుకొని అభయం ప్రసాదించే దేవదేవుడు విశాలనేత్రుడు. వేదవేద్యుడు. సనాతనుడు. భక్తులకు పిలచిన వెంటనే పలికే దైవం. ప్రతి వర్షం అంగకోసల కర్ణాటక, కాశీ ఘూర్జర చోళ కేరళ పాండ్యాది సర్వదేశాల జనులూ, సకుటుంబ సపరివార సమేతులై స్వామివారిని సేవించడానికి వస్తుంటారు. దేవతలు, ఋషులు, సిద్ధులు, యోగులు, సనకాది బ్రహ్మ పుత్రులు స్వామి సేవకు వేంచేసి, దర్శించుకొని సంతృప్తులై వెడుతుంటారు.




# శ్రీ మత్స్యమహాపురాణం

తాను సృష్టించిన కుమార్తెను తానే పొందుట కారణంగా, ఆ దానికి కారణభూతుడైన మన్మథుని బ్రహ్మదేవుడు ఈ విధంగా శపించాడు - "మన్మథా ! " నా యంతటిమహనీయుని కూడా, నాపై బాణ ప్రయోగం చేసి సంక్షోభం చెందిన మనసుగలవాడినిగా చేసావు. నీకిదే నా శాపం - త్వరలో నిన్ను రుద్రుడు కోపంతో భస్మం చేస్తాడు".ఆ మాటలు విన్న మన్మథుడు వెంటనే ఉలిక్కిపడి "సృష్టికర్తా! ఇప్పుడు మీరు నన్నుఅకారణంగా శపించారు. మీరేగదా! నన్ను సర్వప్రాణులకు ఇంద్రియములను సంక్షోభింపజేయువానిగా పుట్టించారు. అంతేకాదు మీరు నాతో "మన్మథా! నీవు ఇప్పుడు అప్పుడు అని సమయ నిర్దేశ్యం లేకుండా ఎల్లవేళలా - ఎల్లచోట్లా హాని కల్గించు తలంపుతో ప్రయత్నించి అయినా స్త్రీపురుషుల మనస్సులను కలతపఱచు. అటువంటి శక్తిని నీకు ప్రసాదిస్తున్నాను" అని అన్నారు. జ్ఞాపకం లేదా! అందువల్ల నా ప్రయత్నం నేను చేసాను.ఇందు నా దోషం ఇసుమంత కూడా లేదు. దయతో మరల నాకు శరీరం లభించేట్లు అనుగ్రహించండి. అని మన్మథుడు పరిపరివిధాల బ్రహ్మదేవుడిని వేడుకొన్నాడు.

అప్పుడు బ్రహ్మ మన్మథునితో ఇలా అన్నాడు — " మన్మథా! వైవశ్వత మన్వంతర కాలంలో యదువంశంలో నా బలాన్ని, నా సత్త్వాన్ని పొంది రాముడనే పేరుతో మానవుడు జన్మిస్తాడు. అతడు ద్వారకలో నివసిస్తాడు. శత్రువుల పురాలను ధ్వంసం చేస్తూ మహాశూరుడుగా ప్రశస్తికెక్కుతాడు, అప్పుడు నీవు అతని తమ్మునకు అతనితో సమమైన సత్త్వాన్ని, బలాన్ని కూడి కుమారునిగా జన్మిస్తావు. ఈవిధంగా తిరిగి శరీరాన్ని పొంది అనంతమైన భోగాలను అనుభవిస్తావు. "అనంతరం భరతవంశం ముగిసే కాలంలో నీవు వత్సరాజునకు కుమారుడవై, ధర్మానుసారంగా ప్రళయకాలం వరకు విద్యాధరులకు రాజువైయుండి చివరకు నా సారూప్యాన్ని పొందుతావు" ఈ విధంగా మన్మధుడు శాపంచేత శోకాన్ని, అనుగ్రహంతో ప్రమోదాన్ని పొంది తాను వచ్చిన మార్గంలో వెళ్ళి పోయాడు. ఈ కథను విన్న శౌనకాది ఋషులు సూతమహర్షిని ఈవిధంగా ప్రార్థించారు. సూతమహర్షి! దేహాన్ని కోల్పోయిన మన్మథుడు మరల వైవశ్వతమన్వంతరంలో యదువంశంలో మానవునిగా సశరీరంతో జన్మిస్తాడని చెప్పారు. అసలు రుద్రుడు మన్మథుని ఎందుకు బూడిద చేసాడు. కుమారుడే లేని ఈ బ్రహ్మ నుండి మొదట సృష్టి ఏవిధంగా జరిగింది, మొదటి నుండి ఈ వృత్తాంతాన్నివినాలని కుతూహలంతో ఉన్నాము - ఈ వృత్తాంతము మాకు చెప్పగోరుతున్నాము." అని శ్రద్ధాసక్తులతో వినడానికి సంసిద్ధులైన శౌనకాది మునులకు సూతమహర్షి ఈ విధంగా చెప్పడం ప్రారంభించాడు.

....ఇంకా ఉంది



# ఐశ్వర్యయోగం

శ్రీ మహాగణాధిపతయేనమః శ్రీ మాత్రేనమః శ్రీ గురుభ్యోనమః

ఆరోగ్యమే ఐశ్వర్యంగా భావించి జీవించే భక్తజనావళికి ఈ ఐశ్వర్యయోగం అమృతకలశం. సద్భక్తుల హృదయాలలో చేరిన మాలిన్యాన్ని తొలగించడానికి, సకల ఆరోగ్యసంపదలు అందరికీ అందజేయడానికి, శ్రీ లలితాసహస్రనామాలనే కుసుమాలను ఐశ్వర్యయోగంగా మలచారు సద్గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు. లలితా సహస్రనామాలు అందరికీ సుపరిచితమే కానీ, ఏ నామాన్ని పారాయణం చేస్తే, తమ జీవనగమనాన్ని మార్చుకోవచ్చో తెలియజేసేదే ఐశ్వర్యయోగం. సమస్త జనులకు ఇది దివ్య ఔషధము

## 355. సంహృతాశేషపాషండా [ఓం ఐం హ్రీం శ్రీం సంహృతాశేషపాషండాయై నమః]



శాస్త్రములలో చెప్పబడిన విధంగా ప్రవర్తించడమే సదాచారం. పురాణాలు, ఇతిహాసాలు, సంహితలు జీవులు ఎలా నడచుకోవాలో తెలియజేసాయి. 14 శాస్త్రాలలోచెప్పబడిన విధానం ప్రకారం జీవులు నడచుకొనేలా చేస్తుంది కనుక అమ్మవారిని సదాచారప్రవర్తిక అన్నారు.

### మంత్ర ప్రయోగం — ఫలితం

వేదాలలో చెప్పబడిన సదాచారం ప్రవర్తిల్లేలా చేయకపోతే జీవులు భ్రష్టులౌతారు. ధర్మవిరుద్ధ కర్మలు ఆచరించి పాపాత్ములై రోగులై దరిద్రులై కష్టాలపాలవుతారు. ఆ కష్టాలను తొలగించే మంత్రమిది. సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాలలో అర్ఘ్యప్రదానం అయ్యాక [సూర్యునికి నీటిని దోసిళ్ళతో మూడు సార్లు సమర్పించాక] ఈ మంత్రాన్ని 27 సార్లు చొప్పున కొంతకాలం జపం చేస్తే పాపాత్ముల పాపకర్మలు నశించి, శాస్త్ర ఆచారాలను పాటిస్తూ, సాధకులై, పుణ్యాత్ములై సర్వదుఃఖాల నుండీ విముక్తులవుతారు. ఈ మంత్ర జపానికి ప్రత్యేక పూజలు అవసరం లేదు.

.

... మరొక నామార్థ వివరణ వచ్చే సంచికలో

# ఋషి చరిత్ర

## ఋష్యశృంగ మహర్షి

జాబాలి వాల్మీకి రామాయణం అయోధ్య కాండలో కనిపించే ఒక ప్రముఖ మహర్షి. ఈయన దశరథ మహారాజు సభాసదులలో ఒకరు మరియు పురోహితుడు. హిందూ పురాణాల ప్రకారం త్రేతాయుగానికి చెందిన ఈయన గొప్ప తపస్వి.

- ఇతర పేర్లు: జావళి, సత్యకామ జాబాలి
- లింగం: పురుషుడు
- వృత్తి: పురోహితుడు, దశరథుని సలహాదారు

పురాణాల ప్రకారం మహర్షుల జన్మవృత్తాంతాలు ఎంతో విచిత్రంగా ఉంటాయి. జాబాలి 'జబాల' అనే విప్ర స్త్రీకి దేవతా వరప్రసాదంగా జన్మించారు.జాబాలికి యుక్తవయస్సు రాగానే, ఆయన తల్లి హరిద్రుమతుడు అనే గురువు వద్దకు విద్య నేర్చుకోవడానికి పంపింది. ఉపనయన సమయాన గురువు అతని కులగోత్రాలను అడగ్గా, తనకు తెలియదని చెప్పి తల్లిని అడిగి రమ్మన్నాడు. అప్పుడు తల్లి అతడితో: "*కుమారా! నాకు నీ తండ్రి ఎవరో, మన గోత్రమేమిటో తెలియదు. నా యౌవనంలో దాసిగా అనేక చోట్ల తిరిగి పనిచేస్తూ నిన్ను కన్నాను. నా పేరు జబాల. కాబట్టి నీ పేరు సత్యకామ జాబాలి అని నీ గురువుకు చెప్పు* "అని పంపింది.ఆమె సత్యనిష్ఠకు, బాలుని నిజాయితీకి మెచ్చిన గురువు, తన దివ్యదృష్టితో అతని జన్మ వృత్తాంతాన్ని గ్రహించి, అతనికి గాయత్రీ మంత్ర ఉపదేశం చేశారు. నాటి నుండి ఆయన "సత్యకామ జాబాలి" గా ప్రసిద్ధి చెందారు.బ్రహ్మవిద్యను అభ్యసించే అర్హత సాధించే వరకు, గురువుగారి ఆదేశం ప్రకారం జాబాలి ఆశ్రమ గోవులను మేపేవారు. ఆయన సత్యనిష్ఠకు, గురుభక్తికి మెచ్చిన దేవతలు అతనికి సహాయం చేయాలనుకున్నారు.ఒకరోజు వాయుదేవుడు ఒక వృషభం (ఎద్దు) రూపంలో వచ్చి, "*నీ సత్యనిష్ఠ వల్ల ఈ గోవులు వేల సంఖ్యకు చేరాయి. వీటిని తిరిగి ఆశ్రమానికి తీసుకెళ్ళు* " అని చెబుతూ, అతనికి బ్రహ్మజ్ఞానానికి సంబంధించిన ఒక దివ్య మంత్రపాదాన్ని ఉపదేశించాడు. ఆ తర్వాత మార్గమధ్యంలో అగ్నిదేవుడు, సూర్యదేవుడు మరియు "మద్గుయ" అనే పక్షి కూడా మిగిలిన మంత్రపాదాలను బోధించాయి. అలా జాబాలి గురుగృహానికి చేరుకునే సరికే సంపూర్ణ బ్రహ్మజ్ఞాని అయ్యారు.ఆయన ముఖంలోని దివ్యతేజస్సును చూసిన గురువు హరిద్రుమతుడు సంతోషించి, ఆ బ్రహ్మజ్ఞానాన్ని స్థిరపరుస్తూ సంపూర్ణంగా ఉపదేశించి ఆశీర్వదించారు.జాబాలి మహర్షి తిరుమల కొండలలో నివసించి ఘోర తపస్సు ఆచరించారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వాయవ్య దిశలో ఉన్న ఆ పవిత్ర ప్రదేశాన్ని ప్రస్తుతం "జాబాలి తీర్థం" అని పిలుస్తారు. ఇక్కడ హనుమంతుడు, వినాయకుడి విగ్రహాలు ఉన్నాయి. తీవ్రమైన గ్రహదోషాలు ఉన్నవారు ఈ తీర్థాన్ని దర్శించుకుని స్వామివారిని పూజిస్తే దోషాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.జాబాలి మహర్షి నర్మదా నది ఒడ్డున గల పాలరాతి శిలల గుహలలో అనేక సంవత్సరాలు ధ్యానంలో గడిపారు. ఆయన నివసించిన ఈ పుణ్యక్షేత్రమే కాలక్రమేణా ప్రస్తుత మధ్యప్రదేశ్‌లోని "జబల్‌పూర్" (Jabalpur) గా రూపాంతరం చెందింది.చిత్రకూట పర్వత ప్రాంతంలో ఆశ్రమాన్ని నిర్మించుకుని, సుబ్రహ్మణ్యస్వామిని ఆరాధించి జాబాలి మహర్షి అనేక పరతత్వ రహస్యాలను గ్రహించారు. ఆయన పిప్పలాద మహర్షికి బోధించిన బ్రహ్మజ్ఞానమే "జాబాల్యుపనిషత్తు" గా ప్రసిద్ధి పొందింది. అలాగే సామవేదంలోని *చాందోగ్య ఉపనిషత్తు* లో కూడా సత్యకామ జాబాలి కథ వివరంగా కనిపిస్తుంది. దక్షిణ భారతదేశంలోని కొందరు బ్రాహ్మణులలో 'జాబాలి గోత్రం' వాడుకలో ఉంది.

.ఇంకాఉంది

## శ్రీ శివమానసపూజా స్తోత్రమ్

రత్నైః కల్పితమాసనం హిమజలైః స్నానం చ  దివ్యాంబరం
నానారత్నవిభూషితం మృగమదామోదాంకితం చందనమ్ |
జాతీచంపక బిల్వపత్రరచితం పుష్పం చ ధూపం తథా
దీపం దేవ దయానిధే పశుపతే హృత్కల్పితం గృహ్యతామ్ ||1||

సౌవర్ణే నవరత్నఖణ్డరచితే పాత్రే ఘృతం పాయసం
భక్ష్యం పంచవిధం పయోదధియుతం రంభాఫలం పానకమ్ |
శాకానామయుతం జలం రుచికరం కర్పూరఖణ్డోజ్జ్వలం
తాంబూలం మనసా మయా విరచితం భక్త్యా ప్రభో స్వీకురు ||2||

ఛత్రం చామరయోర్యుగం వ్యజనకం చాదర్శకం నిర్మలం
వీణాభేరి మృదంగ కాహలకలా గీతం చ నృత్యం తథా |
సాష్టాంగం ప్రణతిః స్తుతిర్బహువిధా హ్యేతత్సమస్తం మయా
సంకల్పేన సమర్పితం తవ విభో పూజాం గృహాణ ప్రభో ||3||

ఆత్మా త్వం గిరిజా మతిః సహచరాః ప్రాణాఃశరీరం గృహం
పూజా తే విషయోపభోగరచనా నిద్రా సమాధిస్థితిః |
సంచారః పదయోః ప్రదక్షిణవిధిః స్తోత్రాణి సర్వా గిరో
యద్యత్కర్మ కరోమి తత్తదఖిలం శంభో తవారాధనమ్ ||4||

కరచరణకృతం వాక్కాయజం కర్మజం వా
శ్రవణనయనజం వా మానసం వాఽపరాధమ్ |
విహితమవిహితం వా సర్వమేతత్క్షమస్వ
జయ జయ కరుణాబ్ధే శ్రీ మహాదేవ శంభో ||5||

ఇతి శ్రీమచ్ఛంకరాచార్యవిరచితం శివమానసపూజాస్తోత్రమ్ సమాప్తమ్ ||